హనుమకొండ చౌరస్తా : కేయూలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

కాజీపేట : అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాదిగ మహాజనుల వేదిక బాధ్యులు

వరంగల్ లీగల్ : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

హనుమకొండ : అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీఎన్జీవోలు

అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్
- జిల్లాలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి
- నివాళులర్పించిన పలువురు నేతలు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, ప్రజలు

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు కడియం, నాయిని, నాగరాజు, రేవూరి, మేయర్ సుధారాణి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రుపాషా, కలెక్టర్ ప్రావీణ్య, బల్దియా కమిషనర్ అశ్విని

నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 14 : అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం.. ఆయన ఆశయాలను సాధిద్దామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, అనంతరం అంబేద్కర్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని కొనియాడారు. సాధారణంగా అంబేద్కర్ పేరును గ్రామం, వీధికో ఏర్పాటు చేసుకుంటారని, మాజీ సీఎం కేసీఆర్ సచివాలయానికి పేరు పెట్టి 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని టీఎన్జీవోస్ భవన్‌లో జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు ఆకుల రాజేందర్, నక్కలగుట్టలోని టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్‌లో ఇన్‌చార్జి డైరెక్టర్లు అశోక్ కుమార్, సదర్‌లాల్, తిరుపతి రెడ్డి, హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రుపాషా, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కలెక్టర్ ప్రావీణ్య, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, బీజేపీ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా గ్రంథాలయంలో చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ ఎస్టీ సంఘం అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బరిగల నారాయణ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కీర్తి సత్యనారాయణ, నిట్‌లో ఇన్‌చార్జి డైరెక్టర్ ఉమామహేశ్, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కాకతీయ యూనివర్సిటీలో వీసీ ప్రతాప్‌రెడ్డి, ఆత్మకూరులో ఎస్సై తిరుపతి, గూడెప్పాడ్‌లో పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వైజర్ పోరెడ్డి మల్లారెడ్డి, కేయూలోని అంబేద్కర్ విగ్రహానికి వర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ కుమార్‌లోధ్, దామెర మండలంలోని ఓగులాపురం సమీపంలోని డీస్నీల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ముఖ్య సలహాదారులు మల్లయ్య, సదయ్య, కరస్పాండెంట్ శోభారాణి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఊరుగొండలో గ్రామస్తులు బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. పరకాలలోని అంబేద్కర్ సెంటర్, సీఎస్ఐ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండేల భద్రయ్య, ధర్మసాగర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం చేపట్టారు. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, కాజీపేట చౌరస్తాలో మాదిగ మహాజనుల వేదిక కన్వీనర్ గబ్బెట శ్రీనివాస్, బాపూజీనగర్‌లో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు మర్యాల కృష్ణ, బండి విజయ్‌కుమార్ అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. డీజిల్ కాలనీ నుంచి కాజీపేట చౌరస్తా వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి పాల్గొన్నారు. రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ ఆవరణలో సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, శాయంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణ రెడ్డి శాయంపేట జీపీ సిబ్బందికి చీరెలు అందజేశారు. ఐనవోలులో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి మేయర్ గుండు సుధారాణి బల్దియా ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కాగా, అంబేద్కర్ జయంతి వేడుకలకు డుమ్మా కొట్టిన 37మంది అధికారులకు కమిషనర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. 35వ డివిజన్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మేయర్‌తో కలిసి ఆమె ఆవిష్కరించారు. వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో అంబేద్కర్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధీర్, జనరల్ సెక్రటరీ రమాకాంత్, హనుమకొండ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి కొత్త రవి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

ఎల్కతుర్తి : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

వరంగల్ : 35వ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొండా సురేఖ

శాయంపేట : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రజతోత్సవ మహాసభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ధర్మసాగర్, ఏప్రిల్ 14 : ఈ నెల 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో సోమవారం మండలంలోని నారాయణగిరి గ్రామంలో పార్టీ మండల ఇన్‌చార్జి కర్ర సోమిరెడ్డి వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పార్టీ కమిటీలు, గ్రామ ఇన్‌చార్జిలకు వాల్‌పోస్టర్లు, సభకు సంబంధించిన మేటీరియల్స్ పంపిణీ చేశారు. ప్రజల్లో చైతన్యం కల్పించి సభకు తరలించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు లక్క శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మేకల విజయ్ కుమార్, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : నారాయణగిరి గ్రామంలో బీఆర్ఎస్ రజతోత్సవ వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కర్ర సోమిరెడ్డి

రక్త దాతలు ప్రాణదాతలు

ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ, ఏప్రిల్ 14 : రక్త దాతలు ప్రాణదాతలు అని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతిని సందర్భంగా సోమవారం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం కంపెనీ అధ్యక్షుడు ఆనందం, కార్యదర్శి కుమారస్వామి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ హాల్‌లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. అందరూ కలిసిమెలిసి ఉండాలని, స్త్రీలు స్వేచ్ఛగా తిరగాలని, విద్య, వైద్యం, సమాన హక్కులు, అవకాశాలు ఉండేలా సమ సమాజాన్ని నిర్మించుకోవాలని పోరాడిన ఘనత అంబేద్కర్‌ది అని అన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. శిబిరంలో 150 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు అందజేశారు. సీజీఆర్ఎఫ్ నిజామాబాద్ చైర్మన్ నారాయణ, హనుమకొండ ఎస్ఈ మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

జార్జిరెడ్డి స్ఫూర్తితో సమ సమాజాన్ని స్థాపించుకోవాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 14 : పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు జార్జిరెడ్డి స్ఫూర్తితో కుల, మత, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమ సమాజాన్ని స్థాపించుకోవాలని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ దినేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో 'మార్నింగ్ వాక్' కార్యక్రమం నిర్వహించారు. మొదటి గేటు నుంచి రెండో గేటు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆస్నాల శ్రీనివాస్, హనుమకొండ బార్ కౌన్సిల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తీగల జీవన్, నున్న అప్పారావు, ముల్క రవి, పీడీఎస్‌యూ రాష్ట్ర నేతలు మొగిలి వెంకట్‌రెడ్డి, నరసింహరావు, విజయ్‌ఖన్నా పాల్గొన్నారు.

రైలు కింద పడి రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య

కాజీపేట, ఏప్రిల్ 14 : మద్యానికి బానిసైన ఓ రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఇంటిలో భార్యతో గొడవపడి కాజీపేట రైల్వే జంక్షన్ శివారులోని వడ్డేపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో సంఘమిత్ర రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం వెలుగు చూసింది. కాజీపేట జీఆర్పీ ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్డేపల్లిలోని పరిమళ కాలనీకి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ పురం సంజీవరావు (76) కొంతకాలంగా మద్యానికి బానిసై, అకారణంగా ఇంట్లో భార్యతో గొడవపడి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ ఉండేవాడు. ఆదివారం రాత్రి మద్యం తాగి భార్య విజయతో గొడవ పెట్టుకుని ఆత్మహత్య చేసుకుంటానని రాత్రి 10 గంటల తర్వాత ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. హసన్‌పర్తి రోడ్డు– కాజీపేట టౌన్ రైల్వే స్టేషన్ల మధ్యలోని వడ్డేపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అతడికి కొడుకు, కూతురు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించినట్లు చెప్పారు.

సంజీవరావు (ఫైల్)

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

శాయంపేట, ఏప్రిల్ 14 : మండలంలోని సూరంపేట గ్రామంలో యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన మండల విద్యాసాగర్ (30) వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఏడాదిన్నర క్రితం ఎలుకుర్తి హవేలికి చెందిన స్వప్నతో విద్యాసాగర్‌కు వివాహం జరిగింది. అయితే వీరికి పిల్లలు లేరు. సోమవారం విద్యాసాగర్ గట్లకానిపర్తి గ్రామంలో ఓ సంవత్సరీకం కార్యక్రమానికి హాజరై సాయంత్రం ఇంటికి వచ్చినట్లు తెలిపారు. ఎవరూ లేకపోవడంతో ఇంట్లో ఉరివేసుకున్నట్లు పేర్కొన్నారు. తల్లి ఇంటికి వెళ్లిన భార్య స్వప్న ఇంటికి వచ్చేసరికి తలుపులు వేసి ఉన్నాయి. చుట్టుపక్కల వారిని పిలవడంతో విద్యాసాగర్ ఉరివేసుకున్నట్లు గమనించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకుని విద్యాసాగర్ మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. అయితే విద్యాసాగర్ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో? వివరాలు మాత్రం తెలియరాలేదు. రాత్రి వరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్సై పరమేశ్ చెప్పారు.

విద్యాసాగర్(ఫైల్)

పది మంది పేకాటరాయుళ్ల అరెస్టు

శాయంపేట, ఏప్రిల్ 14 : పేకాట శిబిరంపై దాడి చేసి పదిమంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై జక్కుల పరమేశ్ తెలిపారు. మండలంలోని వసంతాపూర్ గ్రామంలో సోమవారం సాయంత్రం పేకాడుతున్నట్లు సమాచారం వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసు సిబ్బంది శిబిరంపై దాడి చేసి పది మందిని పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుంచి రూ.22వేలు నగదు, ఏడు ద్విచక్రవాహనాలు, 10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

గ్రేటర్‌లో 10వేల 'రాజీవ్ యువ వికాసం' దరఖాస్తులు

కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన గ్రేటర్ కమిషనర్ అశ్విని

వరంగల్, ఏప్రిల్ 14 : గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్ల పరిధిలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు పది వేలకు పైగా వచ్చాయని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. సోమవారం కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌ను ఆమె తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా దరఖాస్తులు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువతకు మంచి అవకాశమన్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లోనూ నిరుద్యోగ యువతకు ఇబ్బందులు కలుగకుండా గ్రేటర్ పరిధిలో 8 ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించామని చెప్పారు. చివరి రోజు సాయంత్రం 5 గంటల వరకు 10,254 దరఖాస్తులు వచ్చాయని ఆమె పేర్కొన్నారు.

25ఏళ్లకు అపూర్వ కలయిక

శాయంపేట/పరకాల, ఏప్రిల్ 14 : మండలంలోని గట్లకానిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999–2000 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. 25 ఏండ్ల తర్వాత కలసుకున్న విద్యార్థులు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఉత్సాహంగా గడిపారు. 76 మందిలో నలుగురు మృతి చెందడంతో మౌనం పాటించి వారికి నివాళులర్పించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. ఉపాధ్యాయులు పెద్దిరెడ్డి మల్లారెడ్డి, సాంబారెడ్డి, సాయన్న, ధర్మారావు, షేక్ హాజీ నూరానీ, సురేందర్, ప్రతాప్, బండారి కుమారస్వామి పాల్గొన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్ఆర్ రెడ్డి కళాశాలలో 15 సంవత్సరాల క్రితం డీఎడ్ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. పట్టణ శివారులోని లలిత కన్వెన్షన్‌లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పలువురు పాల్గొని అప్పటి గురువులను సన్మానించారు. రాణి, పూర్ణచందర్, రామేశ్వర్, వెంకన్న, శ్రీనివాస్, సుమలత, రజిత, క్రాంతి పాల్గొన్నారు.

పరకాల : ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

మర్రి యాదవరెడ్డికి ఎర్రబెల్లి, దాస్యం పరామర్శ

హనుమకొండ, ఏప్రిల్ 14 : కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి తల్లి వెంకటమ్మ(95) ఇటీవల మృతిచెందగా, పలువురు పరామర్శించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మధుమతి దంపతులు, కార్పొరేషన్ మాజీ చైర్మన్ గాంధీనాయక్ వెంకటమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

వెంకటమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

మర్రి యాదవరెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దాస్యం, నన్నపునేని

ఆత్మీయ స్పర్శ అన్ని రుగ్మతలకు మందు

హనుమకొండ, ఏప్రిల్ 14 : ఆత్మీయ స్పర్శ అన్ని రుగ్మతలకు మందు... తీవ్రమైన వ్యాధిగ్రస్తులు, వృద్ధులకు ఆత్మీయ స్పర్శతో ఎక్కువ ఉపశమనం లభిస్తుందని డాక్టర్ కిశోర్ అన్నారు. వృద్ధులు, రోగుల కోసం ఏర్పాటు చేసిన ఆత్మీయ రీహాబిలిటేషన్ సెంటర్ మొదటి వార్షికోత్సవం మడికొండలోని టీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సోమవారం జరిగింది. సంస్థ డైరెక్టర్ కిశోర్ మాట్లాడుతూ.. ఇది కొందరు వైద్యులు సేవాభావంతో ఏర్పాటు చేసిన సంస్థ అని, దీన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా బిజీ లైఫ్‌లో పెద్దవారిని, రోగులను చూసుకునే అవకాశం లేనివారికి ఈ సెంటర్ అన్ని రకాల సేవలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు రంగనాథ్‌శర్మ, నాగానంద్, అటల్, భాస్కర్, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, మహేశ్, రవి పాల్గొన్నారు.

వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వెలుగుచూస్తున్న కమలాపూర్ జీపీ లీలలు

- పూర్తికాని ఇంటికి నంబర్ కేటాయింపు..
- ఇంటి పన్ను రసీదు నమోదు

కమలాపూర్, ఏప్రిల్ 14 : కమలాపూర్ గ్రామ పంచాయతీలో అధికారుల లీలలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయి. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇష్టారీతిలో ఇండ్ల అనుమతులు జారీ చేస్తుండడంతో లక్షలు చేతులు మారుతున్నాయి. ప్రభుత్వ భూమిలో చుట్టూ ప్రహరీ, సిమెంట్ ఇటుకలతో గది నిర్మాణం చేసి కప్పు వేయకుండానే వదిలేశారు. దీనికి జీపీ అధికారులు ఇంటి నంబర్, యాజమాన్య ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. రిజిస్ట్రేషన్ కాగితాలు, మ్యుటేషన్ చేసి, ఇంటి పన్ను కూడా వేసి రసీదులు ఇచ్చారు. ఇది మచ్చుకు ఒకటి మాత్రమే.. ఇలా దందాకు తెరలేపిన అధికారులు పదుల సంఖ్యలో ఇండ్లకు అనుమతులు జారీ చేసి అందినకాడికి దండుకుంటున్నారు. మోఖాపై ఇల్లు లేకున్నా ఇల్లు ఉన్నట్లు, గ్రామపంచాయతీ ఇంటి పన్ను రసీదు సైతం పూర్తి చేసి ఆన్‌లైన్‌లో యజమాని పేర్లు నమోదు చేస్తున్నారు. ఏజెంట్లను పెట్టుకుని దందాకు తెరలేపారు. కొనుగోలు చేసిన వ్యక్తులకు ప్రభుత్వ భూమి అని చెప్పకుండా గోప్యంగా ఉంచుతూ ఇంటికి కావాల్సిన డాకుమెంట్లు ఉన్నాయో? లేదో? చూసుకోమంటున్నారు. అన్ని రకాల డాకుమెంట్లు ఉండడంతో ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. ఈ దందా ఉన్నతాధికారులు, స్థానిక నాయకులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు మేనేజ్ చేస్తుండడంతో తమకు ఎదురేలేదని విచ్చలవిడిగా దందా కొనసాగిస్తున్నారు. స్థానికంగా నివాసం ఉండని ఓ వ్యక్తి ఇల్లు కొనుగోలు చేయగా, ప్రభుత్వ భూమి అని తెలియడంతో ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, ఏప్రిల్ 14 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల నేపథ్యంలో బాలసముద్రం సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 10గంటల వరకు కంచరకుంట, కుడా ఆఫీస్, ఏకశిల ఆస్పత్రి, శ్రీనివాస పినాకిల్ దవాఖాన, సెంచురీ బాపిస్ట్ చర్చి, చింతల నర్సింహులు బుక్‌స్టాల్, వాసన్ ఐ కేర్ ఆస్పత్రి ఏరియాల్లో, ఆర్ఈసీ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 10గంటలకు ఫాతిమానగర్ ఏరియాలో, కలెక్టరేట్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 11గంటలకు శాంతి నగర్, సుబేదారి, పోస్టల్ కాలనీ, ఎక్సైజ్ కాలనీ, అదాలత్ జంక్షన్ ఏరియాల్లో, బాలసముద్రం సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు అడ్వకేట్స్ కాలనీ, ఎస్ఆర్ స్కూల్, హంటర్‌రోడ్డు, వరంగల్ పబ్లిక్ స్కూల్, అదాలత్ జంక్షన్ నుంచి జూపార్క్ ఏరియాల్లో, వడ్డేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 10గంటల వరకు వడ్డేపల్లి, విజయ్‌పాల్ కాలనీ, రాఘవేంద్రనగర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

అరసం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 14 : అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో బాలసముద్రంలో సోమవారం భారత రాజ్యాంగ పరిరక్షణ–ఆవశ్యకతపై సదస్సు, సమ్మేళనం నిర్వహించారు. అరసం అధ్యక్షుడు బూర భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిధి హాజరై మాట్లాడుతూ.. భారత స్వాతంత్రోద్యమ ఫలం రాజ్యాంగమని, మనువాద పాలకులు దానికి తూట్లు పొడుస్తున్నారని, రాజ్యాంగ రాతలను చెరిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భారత్ బచావో చైర్మన్ రామబ్రహ్మం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంగల్‌రెడ్డి, సీపీఐ కార్యదర్శి కర్రె భిక్షపతి, దొమ్మాటి ప్రవీణ్‌కుమార్, డాక్టర్ వెంకటి, వెంకటయ్య, చందనాల సుమిత్ర, మార్క శంకర్